గుడిసె నుంచి ఆధునిక
అంగన్వాడీ కేంద్రం వరకు..!




3 లో..



www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily



**గురుకుల విద్యాలయాల్లో నాసిరకం సరుకుల పంపిణీ**




4వ పేజీల్లో



హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 229, ఆదివారం 20-9-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam


# ఎయిర్‌పోర్టుకు పేరు సూచించండి : రేవంత్ రెడ్డి

## పెట్టుబడులు ఉద్యోగాలకు గేట్ వే.. వరంగల్ మామునూరు విమానాశ్రయం భూసేకరణకు 295 కోట్లు విడుదల



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 :**

మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. మామునూరులో రానున్న కొత్త ఎయిర్‌పోర్టుకు ఏం పేరు పెట్టాలో సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటు కోసం చురుగ్గా జరగుతున్న ప్రక్రియలపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ విమానాశ్రయం కలను నిజం చేయలేకపోయిందన్న రేవంత్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కేవలం తమ కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారని వ్యాఖ్యానించారు. ఎట్టకేలకు రేవంత్ రెడ్డి కోరారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటు కోసం చురుగ్గా జరగుతున్న ప్రక్రియలపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ విమానాశ్రయం కలను నిజం చేయలేకపోయిందన్న రేవంత్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కేవలం తమ కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారని వ్యాఖ్యానించారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రజపాలనలో ఇప్పుడు వరంగల్ ఎయిర్‌పోర్ట్ కల సాకారం అవుతోందని స్పష్టం చేశారు. మామునూరు విమానాశ్రయం భూసేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్ల కేటాయించడంతో పాటు అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు.ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణ రాష్ట్రానికి కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.



# యూనిఫామ్... ఆకర్షణీయంగా ఉండాలి

## విద్యార్థులకు నెలాఖరులోగా రెండో జత యూనిఫాం

## వచ్చే ఏడాది పాఠశాలలు తెరచిన రోజే

## నోట్ బుక్స్ యూనిఫామ్ అందజేయాలి

## యూనిఫాం ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 :**

విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని చెప్పారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సమావేశంలో అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులం దరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తం యిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్‌షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి

..మిగతా 2లో

# అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం

## హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

## తన అనర్హతను సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ తరపున పోటీ చేయడమే కారణం

## ఇప్పటికే సుప్రీంలో కేవియట్ దాఖలు చేసిన ఇతర ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 :**

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు.బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను

.మిగతా 2లో

# జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం

## అక్రమాలు జరిగాయని హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫామ్‌హౌస్ భూములను కాంగ్రెస్ బృందం పరిశీలించింది. సీనియర్ నేత కోదండ రెడ్డి నేతృత్వంలోని బృందం ఈ భూముల పరిశీలన కోసం వెళ్లింది. అయితే కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని పక్కకు తప్పించడంతో కాంగ్రెస్ బృందం భూములు పరిశీలించింది. జన్వాడ వద్ద బుల్కాపూర్ నాలా ఆక్రమణలకు గురైందని, ఈ నాలా వాటర్

..మిగతా 2లో





# మధ్యప్రదేశ్‌లో జలపాతంలోకి దూసుకెళ్లిన కారు

## ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది దుర్మరణం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**

మధ్యప్రదేశ్ రాష్ట్రం అగర్ మాల్వా జిల్లా నల్కేద వద్ద ఓ జలపాతంలోకి కారు దూసుకెళ్లడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని జయదేవ్ విహారకు చెందిన ఎనిమిది మంది ఉజ్జయిని బగళాముఖి

# దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో ఉద్యోగ మేళా

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు.. రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ

## 20వ రోజ్‌గార్ మేళాలో 51 వేలకు పైగా నియామక పత్రాల పంపిణీ

## దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ మేళా




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**

2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేస్తోందని, ఇందులో యువత పాత్ర చాలా కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్ వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) దేశ యువతకు కొత్త కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నాయని అన్నారు. కొత్త మార్కెట్లకు భారత వ్యాపారులు చేరుకోవడంతో పాటు, యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాల ఆధారంగా కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో

..మిగతా 2లో

# కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

## హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా

## మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు

## వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి

## ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :**



కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్‌ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్‌ఈ

..మిగతా 2లో

# జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం

మొదటి పేజీ తరువాయి...

హుస్సేన్ సాగర్‌లో కలవాల్సి ఉందని, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా శర్వత్ తెలిపారు. బుల్కాపూర్ నాలాపై ఆక్రమణలు జరిగి ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని పోరాడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మల్లు రవి, ఆది శ్రీనివాస్ పలువురు భూములను పరిశీలించారు.

"అక్రమాల గురించి ప్రజలుకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చాం. ఫామ్‌హౌస్‌ను నాలాపై కట్టారు. ఫామ్‌హౌస్ నిర్మాణానికి అనుమతులు లేవు. ఫామ్‌హౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదు. ఫామ్‌హౌస్ భూ లెక్కలు తేలుస్తాం" - మల్లు రవి, ఎంపీ

జన్వాడ ఫామ్‌హౌస్ భవన నిర్మాణానికి అనుమతి లేదు

జన్వాడ భూములపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసిన ఎంపీ జన్వాడలో అక్రమ ఫాంహౌస్‌లు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఇక్కడ భవన నిర్మాణానికి అనుమతి లేదని మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్‌లో చెప్పారు. గతంలో అడిగితే సర్పంచ్ అనుమతితో నిర్మించుకున్నట్లు యజమాని చెప్పారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి కేటీఆర్‌కు బినామీ అని ఎంపీ చామల పేర్కొన్నారు. ఫామ్‌హౌస్ వద్దకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారని, ఇన్ని ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఎలా కట్టుకున్నారని చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. సర్వే నంబర్ 311, 301, 313లో అక్రమాలు జరిగితే నిగ్గు తేలుస్తామని సవాల్ చేశారు. ఈ భూములన్ని సత్యం రామలింగరాజువని, డీ అండ్ యూ కంపెనీ పేరు మీద భూములు ట్రాన్స్‌ఫర్ చేశారని చామల తెలిపారు. వేరే కంపెనీ నుంచి ఈ భూములను ప్రదీప్‌రెడ్డి పేరుపై ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని, 111 జీవోతో సత్యం రామలింగరాజు ఆస్తులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.

సత్యం రామలింగరాజు కంపెనీ నుంచి ఈ భూములు రాజేష్‌కు బదిలీ అయ్యాయని, ఆ తరువాత ప్రదీప్‌రెడ్డికి బదిలీ అయ్యాయని తెలిపారు. ఈ భూములు కేటీఆర్‌కు స్నేహితుడు ఇచ్చినట్లు ఆధారాలు లేవని, అధికార దుర్వినియోగం చేసి కేటీఆర్, హరీశ్‌రావు కొల్లగొట్టారని ఆరోపించారు.

# జూరాల డ్యాం వద్ద ధర్నా

### సాగు నీటిని విడుదల చేయాలని అన్నదాతల ఆందోళనలు

### కుడి కాలువకు సాగు నీరు విడుదల చేయకపోతే ప్రాణాలైన అర్పిస్తాం

### వారబంధీ ద్వారా సాగు నీరు విడుదల చేయాలి అని డిమాండ్

### జూరాల డ్యాం మీద రహదారి దిగ్బంధం

### గద్వాలలో జిల్లా కలెక్టరేట్ వద్ద కర్నూల్ రహదారి దిగ్బంధం

**గద్వాల , సెప్టెంబర్ 19:**

ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయిని అయిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు మీద ఆదారపడి ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం లక్షల ఎకరాలలో పంటలు సాగు చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక జూరాలలో నీటినిల్వలు తాగునీటి అవసరాలకే సరిపోతాయని అధికారులు సాగుకు నీటి విడుదల నిలిపివేశారు.ప్రస్తుతం సాగైన పంటలకు సంబంధించి రైతులు వరి సాగుపై ఒక్కో ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుతం పంట తుది దశలో కూడా లేదని కనీసం వార బందీ ద్వారా సాగునీరు ఇస్తే గానీ గట్టెక్కే పరిస్థితి లేదని రైతులంటున్నారు.

**కరెంటు కోతలు, సాగునీటి కొరత**

తలాపున కృష్ణానది పారుతున్న గద్వాల జిల్లాలో కుడి కాలువ ద్వారా సాగుకు నీరందని పరిస్థితి తలెత్తింది. వరద సమయంలో జూరాల ప్రాజెక్టు నుంచి వందలాది టీఎంసీల వరద నీరు దిగువన ఉన్న శ్రీశైలానికి విడుదల చేశారు. కృష్ణానది పక్కనే ఉన్న నడిగడ్డలో వ్యవసాయానికి సరిపడ సాగునీరందించడం లేదంటూ నడిగడ్డ రైతాంగం ఆరోపిస్తున్నారు. కరెంటు కోతలు, సాగు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు రోడెక్కాల్సి వచ్చింది. ఇప్పటికే కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందిన నడిగడ్డ రైతాంగం సాగు నీటి కొరతతో అయోమయంలో పడుతున్నారు. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టు మీద ఆదారపడి ఉన్న నడిగడ్డలో వేల ఎకరాల ఆయకట్టులో పంట నష్టం తప్పేట్లు లేదు. దీంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

**కుడి కాలువకు సాగు నీరు విడుదల చేయాలి**

జూరాల కుడి కాలువ ద్వారా సాగు నీరు విడుదల చేయాలంటూ శనివారం ధరూర్ మండలం జూరాల డ్యాం మీద రైతులు ధర్నా చేపట్టారు. అదే విధంగా గద్వాల మండలం పలు గ్రామాల రైతులు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ముంద ఉన్న కర్నూల్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అటు డ్యాం మీద, ఇటు గద్వాల లో ఒకే సారి జూరాల కుడి కాలువ రైతాంగం ఆందోళనకు దిగ్గారు. తలాపున కృష్ణానది పారుతున్న జూరాల ఆయకట్టు రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఎదురయ్యాయని ,పంటలుఎండిపోతున్నాయని, పెట్టిన పెట్టుబడులు ఎల్లక.. అప్పుల ఊబిలో కూరకపోవల్సి వస్తుందని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. జూరాల నుంచి ఆంద్రకు 200 టిఎంసీలు వరద నీటిని తరలించకపోయారని కాని జూరాల మీద ఆదారపడి ఉన్న వ్యవసాయానికి సాగునీటి విడుదల చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. వరద సమయంలో జూరాల నుంచి కుడికాలువ, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాల ద్వార చెరువులకు నీటిని నింపలేదని, దీంతో భూగర్భజలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు ఉండవని తెలిపిన అధికారులు కర్ణాటక నుంచి జూరాలకు వచ్చిన వరద నీటిని నడిగడ్డలో ఉన్న రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపలేదని ప్రభుత్వ తప్పిదాలు అని ఆరోపించారు.

అలాగే... అదికారులు చెప్పినట్లు జూరాల ఆయకట్టు రైతాంగాం పలు గ్రామాలలో ఆరుతడి పంటలు సాగుచేశామని వారబంధీ ద్వార కాలువలకు సాగు నీరందిస్తే తుది దశలో ఉన్న పంటలు ఎండపోయి అప్పుల పాలు అయ్యే పరిస్థితి వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ,ఇరిగేషన్ అధికారులు స్పందించి కుడి కాలువకు సాగు నీరు విడుదల చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలేశరణ్యమని అన్నారు.

**కుడి కాలువకు నీరు ఇవ్వకపోతే ప్రాణాలైనా అర్పిస్తాం -- రైతులు హెచ్చరిక**

జూరాల ప్రాజెక్టు కుడి కాలువకు వెంటనే సాగునీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని, లేని పక్షంలో ప్రాణాలైనా అర్పిస్తామని రైతులు హెచ్చరించారు.



ఎకరానికి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టి వరి, ఆరుతడి పంటలు సాగు చేశామని, విద్యుత్ కోతలు మరియు సాగునీటి కొరత వల్ల పంటలు చేతికి అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వారబంధీ పద్ధతిలోనైనా నీటిని విడుదల చేయకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమవుతాయని స్పష్టం చేశారు.

**జూరాల డ్యాం, గద్వాల వద్ద నిలిచిన ట్రాఫిక్**

జూరాల డ్యాం నుంచి కుడి కాలువకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు జూరాల ప్రాజెక్టుపై, అలాగే గద్వాల జిల్లా కేంద్రంలో భారీ ధర్నా చేపట్టారు. ఈ నిరసనల కారణంగా ఇరు ప్రాంతాల్లోనూ గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.సమాచారం అందుకున్న ధరూర్, గద్వాల పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని సమీక్షిస్తూ, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.రైతుల ధర్నాకు బీజేపీ నాయకుల సంపూర్ణ మద్దతు:

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద రైతులు చేపట్టిన ధర్నాకు బీజేపీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల న్యాయమైన కోరికను వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చింతరేవుల సర్పంచ్ సర్పంచ్ రాజేష్ అయ్యా, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు హన్మంత్ రావు, రజక నరసింహ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రెండు రోజులు మాత్రమే విడుదల చేస్తాం: కేశవరావు, జూరాల ఎస్‌ఈ**

ఎల్‌నినో ప్రభావంతో జూరాల ప్రాజెక్టులో ఉన్న నీటినిల్వలు తాగునీటి అవసరాలకే సరిపోతాయి. సాగునీటిని ఇవ్వటం ఇక ముందు కష్టమే. జూరాలకు రోజూ కనీసం 2వేల క్యూసెక్కుల వరద ఉంటే తప్ప సాగుకు నీరివ్వలేం. ప్రస్తుత పరిస్థితులలో కుడి కాలువకు కొన్ని రోజులు మాత్రమే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.



# శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలి

### శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలి

### తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం, సెప్టెంబర్ 19:**

ఎటపాక మండలం మేడువాయి గ్రామంలోని పాల్ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న 176వ శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆకాంక్షించారు.శనివారం తన చాంబర్‌లో శతాధిక కవి సమ్మేళనానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా సుమారు 200 మంది కవులు ఈ సమ్మేళనంలో పాల్గొననున్నారని, ఇది సంతోషకరమైన విషయమన్నారు. కవి సమ్మేళనాలు తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని భావితరాలకు పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.తెలుగు భాష, సాహిత్యం మనకు అందిన గొప్ప వారసత్వ సంపద అని, దాని విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పేలా భద్రాచలం కేంద్రంగా శతాధిక కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమని బి. రాహుల్ అన్నారు. కవులు, సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధికార ప్రతినిధి, పాల్ రాజు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి సాయిరాం, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ బాబు తోటమల్ల, జిల్లా ప్రతినిధి ఎర్రంశెట్టి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా ప్రారంభమైన 70వ పినపాక జోనల్ స్థాయి క్రీడా పోటీలు

### మార్చ్‌పాస్ట్, క్రీడా జ్యోతితో అలరించిన విద్యార్థులు

**భద్రాద్రి కొత్తగూడెం( పినపాక) సెప్టెంబర్ 19:**

పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా 70వ పినపాక జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పినపాక, కరకగూడెం మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో విద్యార్థుల మార్చ్‌పాస్ట్, క్రీడా జ్యోతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వివిధ క్రీడాంశాల్లో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పినపాక ఎంఈఓ కొమరం నాగయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు జోనల్ స్థాయి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ క్రీడా పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్‌తో పాటు వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఈడీ వీరన్న తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందుతాయని పేర్కొన్నారు.జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. దీంతో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాగబోయిన చందర్‌రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్‌రెడ్డి, పినపాక హెచ్ఎం రామిరెడ్డి, పీఈడీలు వీరన్న, అనిల్, వరలక్ష్మి, రాములమ్మ, బాలరాజు, మహేష్, విజయలక్ష్మి, విజయ, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న జూరాల ఆయకట్టు పంటలను తక్షణమే ఆదుకోవాలి : ఎంపీ డీకే అరుణ

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ లో ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి.

**గద్వాల , సెప్టెంబర్ 19:**



)జూరాల ప్రాజెక్టు పరిధిలోని గద్వాల, ఆత్మకూరులో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఎంపీ డీకే అరుణ శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోతుండటంతో గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల్లోని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని గుర్తు చేశారు. రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రాబోయే మూడు రోజులలోగా జూరాల ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పంటలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత భవిష్యత్తులో అధికారులు నీటిని విడుదల చేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదని, అది కేవలం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని స్పష్టం చేశారు.రైతులు చెమటోడ్చి పండించిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే అన్నదాతలు కన్నీరు పెడుతున్నారని, ప్రభుత్వం స్పందించి జూరాల దిగువన సాగుభూములకు వెంటనే నీటిని విడుదల చేయాలని అన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఎండిపోతున్న పంటలకు తక్షణమే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు.మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం

మొదటి పేజీ తరువాయి...

తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది.

మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో ఉద్యోగ మేళా

మొదటి పేజీ తరువాయి...

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యువతను ఉద్దేశించి ప్రధాని ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా 51వేల మందికి నియామకపత్రాలు అందజేశారు. భారత్ ఇప్పటివరకు వివిధ దేశాలతో 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని మోదీ తెలిపారు. వీటి ద్వారా భారత వ్యాపారులకు కొత్త భాగస్వామ్యాలు, కొత్త మార్కెట్లు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. అదే సమయంలో యువతకు కెరీర్‌లో కొత్త మార్గాలు తెరుచుకుం టున్నాయని పేర్కొన్నారు. భారత యువత నైపుణ్యాలు, ప్రతిభపై ప్రపంచ దేశాల్లో విశ్వాసం పెరుగుతోందని మోదీ అన్నారు. ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, యువత నుంచి ప్రపంచానికి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవల్లో చేరుతున్న యువత ప్రతి నిర్ణయంలోనూ దేశాన్ని అభివృద్ధి, స్వావలంబన దిశగా తీసుకెళ్లే ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. యువతకు ఇతర యువత పట్ల ప్రత్యేక

## యూనిఫామ్... ఆకర్షణీయంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని అన్నారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో జలపాతంలోకి దూసుకెళ్లిన కారు

మొదటి పేజీ తరువాయి...

అమ్మవారి దర్శనానికి కారులో బయలుదేరారు. మార్గం మధ్యలో వీరు ప్రయాణిస్తున్న కారు, నల్కేద వద్ద అదుపుతప్పి జలపాతంలోకి దూసుకెళ్లింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మధ్యప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

మొదటి పేజీ తరువాయి...

హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

# గుడిసె నుంచి.. ఆధునిక అంగన్వాడీ కేంద్రం వరకు..!




## బానోత్ జ్యోతి చొరవతో గంగమ్మ కాలనీ అంగన్వాడీకి కొత్త రూపు

- టీం సంభవ సహకారంతో మెరుగైన వసతులు..
- చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 16 (భద్రాద్రి న్యూస్):** ఒకప్పుడు గుడిసెలో కొనసాగిన అంగన్వాడీ కేంద్రం.. నేడు చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన మౌలిక వసతులతో సరికొత్త రూపాన్ని సంతరించుకుంది. లక్ష్మీదేవిపల్లి మండలం గంగమ్మ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని అంగన్వాడీ టీచర్ బానోత్ జ్యోతి చొరవతో, టీం సంభవ ఫౌండేషన్ సహకారంతో అభివృద్ధి చేశారు.
జిల్లా, ప్రాజెక్టు స్థాయి అధికారులు అందించే ఆదేశాలు, సలహాలు, సూచనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా జ్యోతి కృషి చేస్తున్నారని స్థానికులు తెలిపారు.

### గుడిసె కష్టాలకు తెర.. ఆధునిక కేంద్రానికి శ్రీకారం

గతంలో సరైన మౌలిక వసతులు లేక గుడిసెలో కొనసాగిన ఈ కేంద్రంలో వర్షాలు, ఎండల సమయంలో చిన్నారులను నిర్వహించడం ఇబ్బందిగా ఉండేది. ఈ సమస్యను టీం సంభవ ఫౌండేషన్ ఫౌండర్ సద్గురునాథ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి కేంద్ర అభివృద్ధికి సహకరించారు. దీంతో కేంద్రం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

### కేంద్రంతో పాటు కుటుంబాల్లోనూ మార్పు :

జ్యోతి కేవలం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకే పరిమితం కాకుండా వారి కుటుంబాల ఆరోగ్యం, విద్య, పోషణ, సామాజిక అభివృద్ధిపై కూడా అవగాహన కల్పిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.
గతంలో తల్లిదండ్రులతో కలిసి పొలాలకు, అడవులకు వెళ్లే చిన్నారులను గుర్తించి, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా ప్రోత్సహిస్తున్నారు.

### ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన :

గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇంటి ప్రసవాలకు బదులుగా ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు జరిగేలా గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు.

### కుటుంబ నియంత్రణపై చైతన్యం:

కుటుంబ నియంత్రణ ప్రాధాన్యత, చిన్న కుటుంబం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు 30 మంది మహిళలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించినట్లు తెలిపారు.



అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని పక్కనున్న గ్రామంలో ఉన్న పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులతో అంగన్వాడీ టీచర్

అంగన్వాడీ నుంచి పాఠశాల వరకు విద్యకు ప్రోత్సాహం
అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులు తదుపరి విద్యను కొనసాగించేలా జ్యోతి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గట్టుమల్ల మండల పరిషత్ పాఠశాలలో 30 మంది, వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 20 మంది విద్యార్థులు చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. దాతల సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టేషనరీ తదితర సామగ్రి అందించేలా కూడా చొరవ తీసుకుంటున్నారు.




అటవీ ప్రాంతంలో అందమైన అంగన్వాడి కేంద్రం

### గిరిజన సంస్కృతిలో కుటుంబ సభ్యురాలిగా..

గిరిజనుల సాంప్రదాయ పండుగలు, వేడుకల్లో కుటుంబ సభ్యురాలిగా మమేకమవుతూ వారి సంతోషాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. దీంతో గ్రామస్తులు కూడా ఆమెను తమ కుటుంబ సభ్యురాలిగా భావిస్తూ పండుగలకు ఇళ్లకు ఆహ్వానిస్తున్నారని స్థానికులు తెలిపారు.

### పోషకాహారంపై విస్తృత అవగాహన:

గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై తల్లిపాల వారోత్సవాలు, పోషణ అభియాన్, జాతీయ పోషక వారోత్సవాలు తదితర కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. తల్లిపాల ప్రాధాన్యత, పోషకాహారం, తల్లి–శిశు ఆరోగ్యం, చిన్నారుల ఎదుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు.

### టీం సంభవ సేవా స్ఫూర్తికి నిదర్శనం :

అవసరమైన చోట సేవా చేయూత అందించాలనే సంకల్పంతో టీం సంభవ చేపట్టిన అంగన్వాడీ కేంద్ర అభివృద్ధి కార్యక్రమం సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. కేంద్రం అభివృద్ధికి సహకరించిన టీం సంభవ ఫౌండేషన్ ఫౌండర్ సద్గురునాథ్‌కు అంగన్వాడీ టీచర్ బానోత్ జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గుడిసె నుంచి ఆధునిక అంగన్వాడీ కేంద్రం వరకు వచ్చిన ఈ మార్పు కేవలం భవనానికి వచ్చిన మార్పు మాత్రమే కాదు.. చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషణ, కుటుంబ సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న కృషికి, టీం సంభవ సేవా సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది.




బాలింత స్త్రీలకు తల్లిపాలపై అవగాహన కల్పిస్తు



మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తు




పోషకాహారం సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్టు సిడిపిఓ

# రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఖమ్మం చిన్నారుల సత్తా

**'టేబుల్ టెన్నిస్ ఫర్ లైఫ్' 6వ ఎడిషన్‌లో ఉత్తమ ప్రతిభ.. ప్రత్యేక అవార్డులతో సత్కారం**







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో నిర్వహించిన 'టేబుల్ టెన్నిస్ ఫర్ లైఫ్' 6వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఖమ్మం జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తమ స్థానాలు సాధించారు. చిన్న వయసులోనే టేబుల్ టెన్నిస్‌లో ప్రతిభను చాటుతున్న క్రీడాకారులకు ఈ సందర్భంగా ప్రత్యేక అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న క్రీడాకారుల్లో తేజావత్ రోష్మిత, రాయపూడి హేయాన్, పొదిలి రోహిణికా తన్వి, వై. యశస్విని, నూతక్కి ఠాగూర్, జాయ్ ఇమాన్యుయల్, అనెం యశ్వంత్ ఉన్నారు. ఈ సందర్భంగా విజేతలతో పాటు వారి తల్లిదండ్రులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి (ఇన్‌ఛార్జ్) టి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభను అభినందించారు. క్రీడాకారులను చిన్ననాటి నుంచే తీర్చిదిద్దుతూ మెరుగైన శిక్షణ అందిస్తున్న కోచ్ సాంబమూర్తి కృషిని ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు పరిటాల చలపతి, షేక్ మజహర్, నూతక్కి రంజిత్, రాయపూడి సంతోష్, పొదిలి పాపారావు, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పలు మండలాల్లో అన్న దానం ను ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19( భద్రాద్రి న్యూస్):** నగరం లోని 46వ డివిజన్ శ్రీ గణేష్ సాయిరాం యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ప్రారంభించారు.దీనితో పాటు నగరంలో నీ పలు మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదానం ను ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గణనాధుడు ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులు కృష్ణ ను సత్కరించారు.ఈ కార్యక్రమం లో కర్నాటి వీరభద్రం,బిఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,ముక్కాల రాజేష్ ,బండి నవీన్,మధు,స్థానిక పెద్దలు తొగరు భాస్కర్,కమిటీ సభ్యులు పగిళ్ళ బుచ్చి బాబు,గోనెల లక్ష్మణ్,రవి శంకర్,వికాస్,నవీన్, బన్ను,విగ్గు,జస్వంత్,అభి,రాము,నరేష్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హార్వెస్ట్ 'క్లాస్ సాథీ' అవార్డుల ప్రదానోత్సవం

**- దేశవ్యాప్తంగా హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు.. 24,718 పాయింట్లతో ప్రథమ స్థానం**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** హార్వెస్ట్ విద్యాసంస్థ 25 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల్లో భాగంగా 'క్లాస్ సాథీ ఛాంపియన్‌షిప్–2026' బృహత్ పురస్కార ప్రదానోత్సవం శనివారం ఖమ్మంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి క్లాస్ సాథీ సీఈఓ పంకజ్ అగర్వాల్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా. కనగమణి, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లాస్ సాథీ సీఈఓ పంకజ్ అగర్వాల్ మాట్లాడుతూ, ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు నూతన విద్యా విధానాలకు అనుగుణంగా తమ మేథో సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాన్ని పెంచేందుకు రూపొందించిన క్లాస్ సాథీ యాప్ ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించిన క్విజ్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హార్వెస్ట్ విద్యాసంస్థల విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో అత్యుత్తమంగా యాప్‌ను వినియోగించి 24,718 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లోనూ సాంకేతిక వనరులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.




ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, మెట్రోపాలిటన్ నగరాల్లో లభించే నాణ్యమైన విద్యను ఖమ్మం విద్యార్థులకు చేరువ చేస్తున్న హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. తక్కువ ఖర్చుతో ఉన్నత ప్రమాణాల విద్యను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మరింత మెరుగైన విద్యను అందిస్తూ దేశానికి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ, 25 సంవత్సరాలుగా బాల్యాన్ని ఆనందమయం చేస్తూ, ఒత్తిడిలేని విద్యాబోధనకు ప్రాధాన్యతనిస్తూ హార్వెస్ట్ తనదైన ముద్ర వేసుకుందని అన్నారు. ఇది కేవలం సుదీర్ఘ ప్రయాణం మాత్రమే కాదని, 25 వసంతాల స్ఫూర్తిదాయక ప్రస్థానమని పేర్కొన్నారు. ఈ 25 ఏళ్ల విజయ ప్రయాణం గర్వంతో పాటు మరింత బాధ్యతను గుర్తు చేస్తోందన్నారు. ప్రిన్సిపాల్ ఆర్.




పార్వతిరెడ్డి మాట్లాడుతూ, హార్వెస్ట్ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లోనూ వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంస్థ 25 ఏళ్ల ప్రగతి ప్రయాణంలో భాగస్వాములైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మ్యూజికల్ బ్యాండ్, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు, విద్యాసంస్థల యాజమాన్యం చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలకు చెందిన టెండర్‌రూట్స్, స్ప్రింగ్‌ఫీల్డ్, సెడార్ వ్యాలీ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అకడమిక్ ఇన్‌చార్జీలు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

**- విద్యార్థుల్లో ఎఫ్‌ఎల్‌ఎన్ సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి**

**- జిల్లా విద్యాశాఖ అధికారి జి. సదానందం**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని, వాటిని చిన్నచిన్న లక్ష్యాలుగా విభజించి క్రమపద్ధతిలో అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి జి. సదానందం అన్నారు. స్థానిక జిల్లా సైన్స్ మ్యూజియంలో శనివారం ఖమ్మం జిల్లా అకాడమిక్ ప్యానల్ ఇన్‌స్పెక్షన్ టీం సభ్యుల పరిశీలన నివేదిక, సమీక్ష సమావేశం నిర్వహించారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీఈఓ సదానందం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా రెండో స్థానంలో ఉన్నప్పటికీ, ఇంకా సాధించాల్సిన లక్ష్యాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ప్రతి అకాడమిక్ ప్యానల్ సభ్యుడు ఒక మండలాన్ని దత్తత తీసుకుని, అక్కడి ఉపాధ్యాయులకు అవసరమైన సపోర్ట్, శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తూ వారిని




ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఫ్లీచీ) సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సబ్జెక్టుల వారీగా ఏ మండలం ఏ స్థాయిలో ఉంది, ఇప్పటివరకు ఎంత శాతం లక్ష్యాలను సాధించింది, విద్యా సంవత్సరం ముగిసే నాటికి చేరుకోవాల్సిన లక్ష్యం ఏమిటనే అంశాలను విశ్లేషించాలని డీఈఓ సూచించారు. దీర్ఘకాలిక లక్ష్యాలను నెలవారీగా చిన్నచిన్న లక్ష్యాలుగా విభజించుకుని, వాటి సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు. అకాడమిక్ ప్యానల్ సభ్యులు జిల్లాకు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మధ్య వారధిగా పనిచేయాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రతి నెల ఉత్తమ బోధనా పద్ధతులను అనుసరిస్తున్న కొంతమంది బెస్ట్ ప్రాక్టీషనర్ టీచర్లను గుర్తించి ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించేందుకు ఆలోచిస్తున్నట్లు డీఈఓ సదానందం వెల్లడించారు. అనంతరం జిల్లా ఎఫ్‌ఎల్‌ఎన్ సెల్ సభ్యులు అకాడమిక్ ప్యానల్ సభ్యులకు శిక్షణ అందించారు. ఉపాధ్యాయుల ఉత్తమ బోధనా పద్ధతులను గుర్తించడం, అవసరమైన చోట వారికి మార్గదర్శకత్వం అందించడం, బోధనా సామగ్రి, అభ్యసన పద్ధతులను సూచించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ సమావేశాలు, మండల స్థాయి సమీక్ష సమావేశాల్లో పాల్గొని ప్రస్తుత పరిస్థితిని సమీక్షిస్తూ, తదుపరి నెలకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి, ఎఫ్‌ఎల్‌ఎన్ జిల్లా సెల్ కన్వీనర్ శ్యామ్లాల్, సభ్యులు ప్రవీణ్ కుమార్, శ్రవణ్ కుమార్, సేవ్యా తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ సీటు సాధించిన రోకటి సుష్మకు ఆర్థిక సాయం

*అభినందనలు : శెట్టి*



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన రోకటి రమేష్ - ప్రమీల చిన్న కూతురు రోకటి సుష్మ ఏం బి బి ఎస్ సీటు సాధించిన సందర్భంగా ఖమ్మం రాపర్తి క్యాంప్ ఆపీస్లో ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలుపుతూ ఆర్ధిక సహకారం అందించారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ రావు, కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, జిల్లా కోశాధికారి మదూరీ పూర్ణ చందర్ రావు, సీనియర్ నాయకులు కాపు జేఏసీ చందు జనార్ధన్, డాక్టర్ గడల శ్రీనివాసరావు, తీగల విజయ్, రాపర్తి శరత్ కుమార్, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, ముత్యం ఉప్పలరావు, సముద్రాల శ్రీనివాసరావు, జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్, సూరపనేని బాబురావు, గంగిశెట్టి శ్రీనివాస్, సి హెచ్ విప్లవ కుమార్, పసుపులేటి నాగేశ్వరరావు, బైరిశెట్టి శ్రీనివాసరావు, తాళ్లూరి సోమయ్య, రామిశెట్టి సత్యనారాయణ, వెంపటి నాగేశ్వరరావు నాయుడు , రాపర్తి అరవింద్, రంగిశెట్టి వరుణ్, కాసం వినయ్, జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మంచిగా చదువుకుని మంచి డాక్టర్ గా రాణించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివించిన తల్లి తండ్రులనూ సన్మానించి అభినందనలు తెలిపారు.

## టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో 21న హెల్త్ క్యాంప్

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** ఈ నెల 21న సోమవారం ఉదయం 10 గంటలకు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామా పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యశోద క్లినిక్ సెంటర్ లో యశోద హాస్పిటల్ వైద్యులచే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమానికి జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి గౌస్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఖాదర్ బాబా, టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఇంకా యూనియన్ రాష్ట్ర, జిల్లా, నగర బాధ్యులు, నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ. శిబిరం లో గుండె పరీక్షలతో పాటు ఇతర జనరల్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. 21న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరాన్ని జర్నలిస్ట్ మిత్రులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి వినియోగించుకోగలరని కోరారు.

## కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

*- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్*

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** ఈ నెల 21న (సోమవారం) ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నడిగూడెం గురుకులంలో ఘనంగా నిమజ్జనోత్సవం





**కోదాడ, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం గణనాథుడికి వైభవంగా నిమజ్జనోత్సవం నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం రోజున ఏర్పాటుచేసిన మట్టి గణపయ్యకు ప్రతిరోజు మంగళకరంగా ధూప దీప నైవేద్యాలతో విశేష పూజలు నిర్వహిస్తూ గత ఆరు రోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు బొజ్జ గణపయ్యకు విశేష రీతిలో పూజలు నిర్వహించి శనివారం నిమజ్జనోత్సవం నిర్వహించారు.

# కోదాడ మెగా జాబ్‌మేళాలో సత్తా చాటిన ఎస్‌బిఐటీ విద్యార్థులు

**- 73 మంది విద్యార్థులకు ఉద్యోగాలు..**
**కళాశాల యాజమాన్యం అభినందనలు**



**ఖమ్మం ప్రతినిధి ,సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోదాడలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా--2026లో ఎస్‌బీఐటీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కళాశాలకు చెందిన 73 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ మెగా జాబ్‌మేళాలో 340కుపైగా కంపెనీలు పాల్గొన్నాయని, గూగుల్, విప్రో, ఫాక్స్‌కాన్, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్‌తో పాటు ఐటీ, ఫార్మా, కన్‌స్ట్రక్షన్ తదితర రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించాయని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన తమ కళాశాల విద్యార్థులు వివిధ హోదాల్లో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు సాధించిన ఈ విజయంతో కళాశాలతో పాటు ఖమ్మం జిల్లాకు కూడా మంచి గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రైజింగ్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (ఐజుజు), గాూూఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (గాజజూ) సంయుక్తంగా ఈ మెగా జాబ్‌మేళాను నిర్వహించాయని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారని తెలిపారు. మెగా జాబ్‌మేళాలో కళాశాలకు చెందిన చివరి సంవత్సరం సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్‌కుమార్ తెలిపారు. కళాశాలలో అందిస్తున్న నిరంతర శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల విజయానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్, రీజనింగ్ తదితర అంశాల్లో ఆధునిక శిక్షణ అందించడం వల్ల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా శిక్షణ అందించి బహుళజాతి సంస్థల్లో విద్యార్థులకు అవకాశాలు లభించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపింది. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివప్రసాద్, టి.పీ.ఓ. డా. ఎన్. సవిత, డా. జి. ప్రభాకర్, కె. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ధశీసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లి**
- **వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు**
- **వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి**
- **దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిపి**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు - 19( భద్రాద్రి న్యూస్):** గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, . అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నిమజ్జనం పాయింట్ కు చేరుకునే మార్గాలు... పాటించవలసిన ట్రాఫిక్ సూచనలు




1) రూరల్ మండలం నుంచి మరియు రాపర్తి నగర్,బీసీ కాలనీ, కూరగాయల మార్కెట్, ఆర్ఆర్ స్కూల్ ఏరియా, కొత్త బస్టాండ్ ఏరియా, సాయిబాబా ఆర్చ్, ఆర్టిఏ ఆఫీస్ ఏరియా, బ్యాంక్ కాలనీ, వికలాంగుల కాలనీ, బల్లేపల్లి,ఖానాపురం టేకులపల్లి,న్యూ విజన్ కాలేజ్ పైపు నుండి వచ్చే గణేష్ విగ్రహాలు బైపాస్ ద్వారా ఎన్టీఆర్ సర్కిల్ కి చేరుకొని అక్కడి నుండి ఇల్లందు ఎక్స్ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ జడ్పీ సెంటర్,చెరువు బజార్ బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, ముస్తాఫ్ నగర్ సంబానినగర్, రాఘవ మెడికల్స్, శ్రీరామ్ హిల్స్, దంసలాపురం చెరువుకి వెళ్లేదారి గుండా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి.

2) పంపింగ్ వెల్ రోడ్, గాంధీనగర్, మోతీనగర్, పిఎస్ఆర్ రోడ్, గాంధీచౌక్ సారథినగర్, బొక్కలగడ్డ నుండి వచ్చే వాహనాలు నయాబజార్ నుండి జూబ్లీ క్లబ్ మయూరి సెంటర్, మామిళ్లగూడెం, బురాన్ పురం, బస్ డిపో ఏరియా, కమాన్ బజార్, కస్బా బజార్ నుండి వచ్చే వాహనాలు కిన్నెరసెంటర్, జడ్పీ సెంటర్, చెరువు బజార్ , చర్చి కాంపౌండ్ మీదుగా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

3) శ్రీ శ్రీ, సర్కిల్, శ్రీ నగర్ కాలనీ, రోటరీ నగర్, ఇందిరానగర్, పాత మమతా మెడికల్ కాలేజీ, మమత ఎక్స్ రోడ్, కవి రాజు నగర్, పాత కలెక్టరేట్ బ్యాక్ గల విగ్రహాలు....గట్టయ్య సెంటర్, బ్యాంక్ కాలని,వీడియోస్ కాలనీ నుండి వచ్చే వాహనాలు ఇల్లందు ఎక్స్ రోడ్డు నుండి జడ్పీ కి చేరుకొని చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి.

4) వెంకటగిరి ఎక్స్ రోడ్, శ్రీనివాస నగర్, గ్రేయిన్ మార్కెట్ ఏరియా, ప్రకాష్ నగర్, గుట్టల బజార్, జహీర్ పుర తండా అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా విగ్రహాలు మొత్తం మెయిన్ రోడ్డు ద్వారా చర్చి కాంపౌండ్ కి చేరుకొని అక్కడి నుండి నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి.

5) గొల్లగూడెం మధురానగర్ రాఘవయ్య నగర్ మమతా కాలేజ్, హార్వెస్ట్ స్కూల్ ఏరియా, అల్లిపురం, కొత్తగూడెం, అల్లిపురం ఎక్స్ రోడ్డు నుండి వచ్చే విగ్రహాలు టాటా మోటార్స్ ద్వారా చెరువు బజార్, చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

6) బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, మిషన్ హాస్పిటల్ ఏరియా, ముస్తఫా నగర్, సంబాని నగర్, పరికముక్కల కాలనీ, శ్రీరామ్ నగర్, శ్రీరామ్ హిల్స్ నుండి వచ్చే విగ్రహాలు మెయిన్ రోడ్డు ఎక్కి నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

తిరుగు ప్రయాణం

7) నిమజ్జనం అనంతరం ప్రజలు మరియు వాహనాలు నిమజ్జనం పాయింట్ నుండి జయశంకర్ విగ్రహం వరకు చేరుకొని ప్రకాష్ నగర్, శ్రీనివాస్ నగర్, జహీర్ పుర తండా, అయ్యప్ప టెంపుల్, వెంకటగిరి ఎక్స్ రోడ్ వైపు వెళ్లేవారు దంసలాపురం బ్రిడ్జిని దాటి బ్రిడ్జి కింది నుండి దంసలాపురం ఊర్లో నుండి ఎస్వీఎం స్కూల్ గుండా శ్రీనివాస నగర్, అయ్యప్ప టెంపుల్, ప్రకాష్ నగర్ వైపు వెళ్లి మెయిన్ రోడ్డు ద్వారా వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చును.

8) ముస్తఫా నగర్, మమతా రోడ్, ఇల్లందు ఎక్స్ రోడ్, ఎన్టీఆర్, బల్లేపల్లి మామిళ్లగూడెం, న్యూ బస్టాండ్ రాపర్తి నగర్, రూరల్ పైపు వెళ్లేవారు జయశంకర్ విగ్రహం దగ్గర నుండి శ్రీరామ్ హిల్స్, రాఘవ మెడికల్స్ దగ్గర రోడ్ క్రాస్ చేసి పరికముక్కల కాలనీ ద్వారా అల్లిపురం ఎక్స్ రోడ్డుకు చేరుకొని అక్కడి నుండి టాటామోటార్స్, లకారం, మమత ఎక్స్ రోడ్డుకు చేరుకొని ఇందిరానగర్, శ్రీ శ్రీ ద్వారా బైపాస్ కు చేరుకొని వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చు.

9) వినాయక నిమజ్జనం అనంతరం బయటకు వెళ్లే దారులను కేవలం వన్ వే ట్రాఫిక్ మాత్రమే అనుమతించబడును కావున ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించగలరు.

# గురుకుల విద్యాలయాల్లో నాసిరకం సరుకుల పంపిణీ

- పేద బిడ్డల కడుపు కొడుతున్న 'నేకాఫ్' కాంట్రాక్ట్ దందా
- రూ. 900 కోట్ల గురుకుల విద్యాలయాల అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- అమ్మలా ఆదరించాల్సిన ప్రభుత్వమే నాసిరకం కూటితో విషం చిమ్ముతోంది
- తెలంగాణ బిసి, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్ ఆగ్రహం




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):-** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లల భవిష్యత్తుతో ప్రభుత్వం రాక్షసంగా ఆడుకుంటోందని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం, స్వేరోస్ నెట్‌వర్క్, భీమ్ వారియర్స్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ బిడ్డలు బాగా చదువుకొని, పౌష్టికాహారం తిని ప్రయోజకులు అవుతారన్న నమ్మకంతో గురుకులాలకు పంపితే, ప్రభుత్వం మాత్రం కాసుల కక్కుర్తి కోసం కల్తీ సరుకులు పంపిణీ చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ లిస్ట్‌లో ఉన్న 'నేకాఫ్' అనే సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా రూ. 900 కోట్ల నిత్యవసర సరుకుల కాంట్రాక్టును కట్టబెట్టడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెం. 17ను రద్దు చేసి, ఈ దందాలపై 'సిట్' ఏర్పాటుచేసి, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

**కల్తీ ఆహారంతో క్యాన్సర్ ముప్పు : జీవో 17తో వికేంద్రీకరణకు ముగింపు**

విద్యార్థులకు అందించే ఆహారంలో బ్రాండ్ లేని నాసిరకం గోధుమపిండి, గంటసేపైనా ఉడకని ఆఫ్రికన్ పప్పులు, కల్తీ నూనెలు సరఫరా చేస్తున్నారని నాయకులు మండిపడ్డారు. మార్కెట్‌లో కేజీ రూ. 50 ఉండే గోధుమపిండిని రూ. 66కి, రూ. 40 ఉండే చక్కెరను రూ. 60కి, రూ. 221 ఉండే ఎండుమిర్చిని రూ. 350 చొప్పున అధిక ధరలకు చూపిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ నాసిరకం, కల్తీ ఆహారం తినడం వల్ల విద్యార్థులు పౌష్టికాహార లోపంతో పాటు మానసిక ఆందోళనలు, శరీర ధృఢత్వం కోల్పోవడం, చివరికి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కూడిన కమిటీల ద్వారా నాణ్యమైన సరుకులు వచ్చాయో లేదో పరిశీలన చేసేవారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ కమిటీలను రద్దు చేసి సెంట్రలైజ్డ్ టెండర్ల పేరిట చిరు వ్యాపారుల పొట్ట కొడుతోందని విమర్శించారు. అధిక ధరల వల్ల విద్యార్థులకు వారానికి ఐదు రోజులు ఇవ్వాల్సిన గుడ్లను రెండు, మూడు రోజులకు కుదించి, అవి కూడా నాసిరకం (తక్కువ గ్రేడ్) గుడ్లను అందిస్తున్నారని ఆవేదన చెందారు.

**- అదృశ్య శక్తుల చేతిలో 'నేకాఫ్'.. రద్దు చేయకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమం ఖాయం**

గతంలో ప్రభుత్వ మార్క్‌ఫెడ్ డిపార్ట్‌మెంట్ చేత బ్లాక్ లిస్ట్‌లో పెట్టబడిన 'నేకాఫ్' సంస్థకు ఏ ప్రాతిపదికన మళ్లీ టెండర్లు ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నాయకులు నిలదీశారు. అసలు నేకాఫ్ వెబ్‌సైట్‌లో బాధ్యుల పేర్లు ఉండవని, దానికి ఎండీ ఎవరో, అసలు కార్యాలయం ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదని తెలిపారు. శ్రీనివాసరావు, మస్తాన్ రావు అనే వ్యక్తులు తెరవెనుక ఉండి ముడుపులు అప్పగించే పనిలో పడ్డారని, అధికారుల సమక్షంలోనే ఈ దోపిడీ జరుగుతోందని వారు ఆరోపించారు. ?తక్షణమే నాసిరకం సరుకుల కాంట్రాక్టును వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా వేదికగా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ, ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ కో-కన్వీనర్ కంకణాల శ్రీనాథ్, స్వేరోస్ సీనియర్ నాయకులు దామెర్ల పృథ్వి రాజ్, బక్క వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు నారపోగు నాగయ్య, కోండ్రు రామచంద్రు, సోలెపోగు శ్యాంసుందర్, హాస్టల్స్ నాయకులు సాయి, ప్రేమ్ కుమార్, బహుజన నాయకుడు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# టి జి జెన్ కో అక్రమాలు, దీర్ఘకాలిక పోస్టింగ్‌లపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలి: ది నేషనల్ అంబేద్కర్ సేన డిమాండ్

**పాల్వంచ క్రైమ్, సెప్టెంబర్19 (భద్రాద్రి న్యూస్):** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (TGGENCO) పరిధిలో జరుగుతున్న ఉద్యోగుల పోస్టింగ్‌లు, బదిలీలు, పదోన్నతులు, దీర్ఘకాలిక సర్వీసులు మరియు ప్రభుత్వ ఆస్తుల డిస్మాంట్లింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని ది నేషనల్ అంబేద్కర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాలూకా రాజేష్ డిమాండ్ చేశారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు పారదర్శకంగా విచారణ జరిపి, నిజాలు తేల్చి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ?శనివారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. జెన్‌కో (GENCO)లో వ్యక్తుల ఇష్టారాజ్యం కాకుండా నిబంధనల రాజ్యాంగం నడవాలని, ఏ ఒక్కరి సిఫారసులతో కాకుండా పత్రాలు, సీనియారిటీ, అర్హత, ఖాళీల ఆధారంగానే పోస్టింగ్‌లు ఉండాలని స్పష్టం చేశారు.

**?ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన కీలక అంశాలు:**

?కే టి పి ఎస్ డిస్మాంట్లింగ్ వివరాలు బహిర్గతం చేయాలి: కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (ఖ్రూూ) లో జరిగిన డిస్మాంట్లింగ్‌కు సంబంధించి ఆయిల్ ట్యాంకర్లు, ఐరన్ స్క్రాప్, టేకు చెట్లు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తుల అంచనాలు, టెండర్లు, అనుమతులు, విక్రయాల వివరాలు, ప్రభుత్వానికి వచ్చిన్న్యాన్ని రికార్డులతో సహా బహిర్గతం చేయాలి.

?SAO-I పోస్టింగ్ వివాదం: ఖ్రూూ VII స్టేజ్‌లో SAO-I బాధ్యతల అప్పగింతలో అర్హత, సీనియారిటీ, క్యాడర్ నిబంధనలు పాటించారా లేదా? ఎ, ఎ× స్టేజ్‌లలో వర్తింపజేసిన ప్రమాణాలనే ఇక్కడ కూడా అమలు చేశారా అన్నదానిపై స్పష్టత ఇవ్వాలి.

AAO -- సి ఈ టి డి బదిలీలపై వివరణ: ాూూూ హోదాలో ఉన్నవారిని ఖాళీలు ఉన్న సి ఈ టి డి కి బదిలీ చేయకుండా KTPS VII స్టేజ్‌లోనే కొనసాగించాల్సిన పరిపాలనా అవసరం ఏమొచ్చిందో వెల్లడించాలి. అలాగే, అర్హులైన ఏ ఏ ఓలకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి.

?5 లక్షల ఆర్థిక లావాదేవీలపై విచారణ: కే టి పి ఎస్ లో కొందరు ఉద్యోగులు రియల్ ఎస్టేట్ మరియు ఇతర వ్యక్తిగత లావాదేవీల పేరుతో ఒక్కొక్కరి వద్ద రూ. 5 లక్షల చొప్పున సుమారు 10 మంది నుంచి వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణలపై బ్యాంకు లావాదేవీల ఆధారంగా పూర్తి విచారణ జరపాలి.



దీర్ఘకాలిక పోస్టింగ్‌ల సమీక్ష: ఒకే ప్రాంతం లేదా పోస్టులో ఐదేళ్లు అంతకంటే ఎక్కువ కాలంగా కొనసాగుతున్న అధికారులను ఏ డి ఈ నుండి చీఫ్ ఇంజనీర్ వరకు, ఏ ఏ ఓ (ూూూ) నుండి ఎఫ్ ఏ ఢసి సి ఏ (FA&CCA) వరకు సర్వీస్ రికార్డులు పరిశీలించి, నిబంధనల ప్రకారం తక్షణమే బదిలీలు చేపట్టాలి.

?పాత ప్రభావాలకే ప్రాధాన్యమా?

?రాష్ట్రంలో ప్రభుత్వం మారినా జెన్ కో కొన్ని నిర్ణయాల్లో పాత పాలకుల/అధికారుల ప్రభావాలే ఇంకా కొనసాగుతున్నాయనే భావన ఉద్యోగుల్లో ఉందనే అభిప్రాయాన్ని రాజేష్ వ్యక్తంచేశారు. మహిళా ఉద్యోగులకు కుటుంబ పరిస్థితులు, భద్రతను పరిగణనలోకి తీసుకుంటూనే పదోన్నతులు, పోస్టింగ్‌లలో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.



?ఈ విషయాలన్నింటిపై టీజీ జెన్కో చైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ (CMD), ఎనర్జీ శాఖ ఉన్నతాధికారులు, ఇంధన శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని తాలూకా రాజేష్ డిమాండ్ చేశారు.

# గిరిజన యువతకు న్యాయం చేయాలి

**- గిరిజన ప్రాంతాల్లో పోలీస్ నియమకాల్లో 75% రిజర్వేషన్ అమలు చేయాలి**

**వైరా, సెప్టెంబర్ 19, (భద్రాద్రి న్యూస్) :** ఖమ్మం జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర ముఖ గిరిజన ప్రాంతాల్లోని స్థానిక యువతకు పోలీస్ ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించేందుకు 75% రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, ట్రాన్స్ జెండర్ ల సాధికారత శాఖ మంత్రి అడ్డలూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గౌరవ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సహాసర గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రావా రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత రాతినిత్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, గిరిజన ప్రాంతాల భౌగోళిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని స్థానిక యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పోలీస్ ఉద్యోగం అంటే కేవలం ఉద్యోగం కాదు స్థానిక యువతకు భవిష్యత్తుకు భరోసా అని, వారి కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం, గిరిజన సమాజానికి ఆత్మవిశ్వాసం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడం ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతోపాటు, పోలీస్ శాఖలో స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న యువతకు అవకాశం కల్పించినట్లు అవుతుందని అన్నారు. స్థానిక యువత పోలీస్ వ్యవస్థలో భాగస్వాములు అయితే ప్రజలకు, పోలీసులకు మధ్య మరింత విశ్వాస పూర్వక సంబంధాలు ఏర్పడతాయని తెలిపారు. గతంలో గిరిజన ప్రాంతాల యువతకు ఎదురైన ఉద్యోగ అవకాశాల సమస్యలను దృష్టిలో ఉంచుకొని 75% రిజర్వేషన్ అమలకు అవసరమైన రాజ్యాంగ, చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు. గిరిజన హక్కులు, సంక్షేమం, విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గిరిజన యువతకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం



తీసుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజన యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించడం కోసం అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు.

# ఉర్రూతలూగించిన గోవిందు భక్తి గేయాల విందు

**- గేయాలు ఆలపిస్తున్న మోదుగు గోవిందరావు, గాయని చైతన్య**

**వైరా, సెప్టెంబర్ 19, (భద్రాద్రి న్యూస్ ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో వివిధ గణేష్ మండపాలలో ప్రముఖ టీవీ సింగర్ మోదుగు గోవిందరావు శనివారం ఆలపించిన భక్తి గేయాలు భక్తులను ఉర్రూతలూగించాయి. మోదుగు గోవిందరావు మరొక ప్రముఖ గాయని చైతన్య తో కలిసి గణేష్ మండప వేదికలపై ఆలపించిన ఆధ్యాత్మిక గేయాలు భక్తులను భక్తసాగరంలో ఉంచాయి. విగ్నేశ్వరుడి పుట్టుక , శివపార్వతుల గురించి పాటలు, అయ్యప్ప, శ్రీరాముడు, అమ్మవారు, వెంకటేశ్వర స్వామి తదితర దేవతామూర్తులను ఆరాధిస్తూ ఈ ఇద్దరూ గాయని గాయకుల పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఖమ్మం నగరంలోని జహీర్ పుర గణేష్ మండపం, కమాన్ బజార్ గణేష్ మండపం తదితర గణేష్ మండపాలలో ఆధ్యాత్మిక గేయాలు అలరించాయి. ఆధ్యాత్మిక గేయాలతో ఆకట్టుకుంటున్న మోదుగు గోవిందరావును , చైతన్యను స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షులు వినోద్ లాహోటి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా వైరా లోని వాసవి కళ్యాణ మండపంలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మోదుగు గోవిందరావు , చైతన్య బృందం పాటలు అందరినీ విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు నూకల శ్రీనివాసరావు, కళ్యాణ మండపం చైర్మన్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్, వైశ్య పట్టణ అధ్యక్షులు ధారా కృష్ణారావు, తెలంగాణ ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శి నూకల అన్నపూర్ణ, , వాసవి క్లబ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి లక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ మహిళా వైస్ ప్రెసిడెంట్ కొదుమూరు భాగ్యలక్ష్మి, నల్ల మల్లేశ్వరి, రాయల విజయలక్ష్మి, గజ్జల మాణిక్యమ్మ, అనుమోలు కుమారి, రంగా వాసవి, బొగ్గవరపు





సునీత, తదితరులు గాయని గాయకులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఖమ్మం కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**- కారేపల్లి 50 పడకల ఆసుపత్రికి మంజూరు చేయాలి.. గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి: భూక్యా వీరభద్రం**

**కారేపల్లి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** ఖమ్మం కేంద్రంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందించేందుకు ఐటీడీఏ ఏర్పాటు అవసరమని ఆయన పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని భాగం రామ నరసయ్య భవన్‌లో శనివారం తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ విస్తృత సమావేశం మండల అధ్యక్షుడు అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంఘం ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

**కారేపల్లిలో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలి**

కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేసి, మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. గిరిజనులు, గ్రామీణ ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.



**రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి**

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభల పోస్టర్‌ను గిరిజన సంఘం నాయకులతో కలిసి సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండలంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించేందుకు సంఘం ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి, తండాల వారీగా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న తెలంగాణ గిరిజన సంఘం మండల మహాసభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండల, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు గిరిజనులు, ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, మండల నాయకులు మాలోతు బాలు నాయక్, బానోతు శ్రీనివాస్ నాయక్, భూక్యా రాంబాబు నాయక్, భూక్యా రమేష్, అజ్మీరా శ్రీను, బానోతు కిషన్ నాయక్, ధర్మశోత్ సూర్య నాయక్, భూక్యా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాం, షూస్ పంపిణీ చేసిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి

**మధిర , సెప్టెంబర్19 (భద్రాద్రి న్యూస్):** ఇల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ మరియు సీపీఎస్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన యూనిఫాం, షూస్‌ను సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి పంపిణీ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ యూనిఫాం, షూస్ అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా మా పాఠశాలలకు వచ్చిన యూనిఫాం, షూస్‌ను ఈరోజు రెండు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కోట వీరయ్య, వార్డు సభ్యులు, జెడ్పీహెచ్ఎస్ మరియు సీపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ నిర్మల జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు యూనిఫాం, షూస్ పంపిణీ చేశారు.





# వర్కింగ్ జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

**ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు వైద్య సదుపాయాలు కల్పించాలి: ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్**

**మధిర, సెప్టెంబర్19 (భద్రాద్రి న్యూస్):** మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న విధంగానే వర్కింగ్ జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందించాలని ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ కోరారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని, వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి,వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, గౌరవాధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు,రావిరాల శశి కుమార్, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, పసుపులేటి శ్రీనివాసరావు, దుబాసి రాజేష్, రాము, వేముల నవీన్ కుమార్, చల్లా శ్రీనివాస రెడ్డి, కోన నరసింహారావు, శ్యామ్, తోట సాయి, కళ్యాణ్, ప్రకాష్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు





# పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

**– ఎస్‌హెచ్‌ఓ విజయ్ సింహారెడ్డి**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 19: (భద్రాద్రి న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 70వ పాఠశాల క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్‌హెచ్‌ఓ విజయ సింహారెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్‌కుమార్ హాజరై క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ విజయ సింహారెడ్డి మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, ప్రతి విద్యార్థీ పాఠశాల స్థాయి నుంచే క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ?మండల విద్యాశాఖాధికారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ.. గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంబళ్ల బాలరాజు ఆధ్వర్యంలో మండల క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. 14, 17 సంవత్సరాల వయసు విభాగాల విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి త్వరలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు పంపిస్తామని వెల్లడించారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరినీ ఎంఈఓ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణా రావు, అలాగే వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.




# వైరాలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

**- విఘ్నేశ్వరుడిని పూజిస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**వైరా, సెప్టెంబర్ 19, (భద్రాద్రి న్యూస్ ) :** వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వినాయక చవితి సందర్భంగా విగ్నేశ్వరునికి వైరా నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్యాంప్ కార్యాలయం నుండి రింగ్ రోడ్డు మీదగా ఇందిరమ్మ కాలనీ, కమ్మవారి కల్యాణ మండపం రోడ్డు నానుకొని, బాణా సంచాలతో, కోలాట బృందంతో, ఆటపాటలతో ఉత్సాహభరిత వాతావరణంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమం సంతోషంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, సిరి, సంపదలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, ఆకాంక్షించారు భక్తిశ్రద్ధలతో సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలతో భక్తిమయ వాతావరణంలో కొనసాగింది.





# అప్పాయిగూడెం పాఠశాలలో 'ఏక్ పేడ్ మా కె నామ్'

**- మొక్కలు నాటి పచ్చదనం పెంపొందిద్దాం..**

**పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన**









**కారేపల్లి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ అప్పాయిగూడెం పాఠశాలలో శనివారం 'ఏక్ పేడ్ మా కె నామ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, వాటిని నిరంతరం సంరక్షించినప్పుడే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను విద్యార్థులు తమ బాధ్యతగా భావించి పెంచాలని సూచించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'ఒక్క మొక్క.. ఎన్నో ప్రయోజనాలు' అనే సందేశంతో నిర్వహించిన కార్యక్రమంలో మొక్కల ప్రాధాన్యత, పచ్చదనం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాటిన మొక్కలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించి, అవి పెద్ద వృక్షాలుగా ఎదిగేలా చూడాలని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి, ఉపాధ్యాయులు జి. సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐ చార్జీల పేరుతో సామాన్యులపై భారం వద్దు

**- చిరు వ్యాపారులపై అదనపు ఆర్థిక ఒత్తిడి లేకుండా చూడాలి: డీసీసీ కార్యదర్శి ధరావత్ బద్రు నాయక్**



**కారేపల్లి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూపీఐ వినియోగంపై సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులపై అదనపు ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఖమ్మం డీసీసీ కార్యదర్శి ధరావత్ బద్రు నాయక్ కోరారు. యూపీఐ చెల్లింపులు ప్రజల రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన నేపథ్యంలో ఎలాంటి అదనపు భారం పడకుండా స్పష్టమైన, ప్రజలకు అనుకూలమైన విధానం ఉండాలని ఆయన పేర్కొన్నారు. కారేపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో చిరు వ్యాపారులు, కిరాణా దుకాణదారులు, వీధి వ్యాపారులు, సామాన్య ప్రజలు ఫోన్‌పే, గూగుల్‌పే తదితర యూపీఐ విధానాల ద్వారా నిత్యం లావాదేవీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించిన నేపథ్యంలో ప్రజలు కూడా డిజిటల్ చెల్లింపులను విస్తృతంగా వినియోగిస్తున్నారని అన్నారు. యూపీఐపై కొత్తగా చార్జీల అంశం తెరపైకి రావడంతో చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజల్లో ఆందోళన నెలకొంటోందని బద్రు నాయక్ పేర్కొన్నారు. ఇప్పటికే పెరుగుతున్న ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులపై చెల్లింపు వ్యవస్థకు సంబంధించిన అదనపు వ్యయం పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలు, చిన్న వ్యాపారులు సులభంగా, ఎలాంటి అనవసర భారం లేకుండా డిజిటల్ చెల్లింపులు చేసుకునే విధంగా విధానాలను రూపొందించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ చెల్లింపులపై ఆధారపడుతున్న చిరు వ్యాపారులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్యులపై అదనపు ఆర్థిక భారం పడకుండా యూపీఐ చెల్లింపుల విధానాన్ని కొనసాగించాలని, చిరు వ్యాపారుల ప్రయోజనాలను కాపాడాలని ధరావత్ బద్రు నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గిరిజన యువతకు న్యాయం చేయాలి

**- ఏజెన్సీ ప్రాంతాల పోలీస్ నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి**

**- సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తదితరుల విజ్ఞప్తి**



**కారేపల్లి , సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక గిరిజన యువతకు పోలీస్ ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేలా 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌తో పాటు పలువురు గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న పోలీస్ నియామక ప్రక్రియలోనూ ఏజెన్సీ ప్రాంతాలకు సంబంధించిన పోస్టుల్లో ఈ ప్రత్యేక రిజర్వేషన్‌ను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్థానిక గిరిజన యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని కోరారు. పోలీస్ ఉద్యోగం స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాన్ని కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న యువత పోలీస్ శాఖలోకి వస్తే ప్రజలకు, పోలీసు వ్యవస్థకు మధ్య మరింత సమన్వయం ఏర్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించే నిబంధనలు అమల్లో ఉన్నాయని, ప్రస్తుతం జరుగుతున్న నియామకాల్లోనూ వాటిని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని గిరిజన ఎమ్మెల్యేలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 2022 పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో షెడ్యూల్డ్ ఏరియాల్లోని సివిల్ కానిస్టేబుల్ ఖాళీల్లో 75 శాతం స్థానికంగా డొమిసైల్ ఉన్న ఎస్టీ, అబోరిజినల్ ట్రైబ్ అభ్యర్థులతో భర్తీ చేసే నిబంధన ఉన్నట్లు పాత నిబంధనలపై నివేదికలు పేర్కొంటున్నాయి. గిరిజన యువతకు విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు వారి హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. గిరిజన యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై గిరిజన రైతులు దృష్టి సారించాలి



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్) :** వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై గిరిజన రైతులు దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), హైదరాబాద్‌లోని ఐఐఓఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్ సంయుక్త ఆధ్వర్యంలో ఐసీఏఆర్--భారత నూనెగింజల పరిశోధనా సంస్థ గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా శనివారం కేవీకే ప్రాంగణంలో కిసాన్ మేళా, పొద్దుతిరుగుడు హైబ్రిడ్ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం వరంగల్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.ఎం. శ్రీధర్ మాట్లాడుతూ... ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాటి ప్రభావంతో వ్యవసాయ రంగంలో ఎదురయ్యే మార్పులను వివరించారు. అనుకూల పరిస్థితుల్లో పొద్దుతిరుగుడును ప్రత్యామ్నాయంగా, లాభదాయకమైన నూనెగింజ పంటగా సాగు చేయవచ్చని తెలిపారు. రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలని సూచించారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి ,భారత నూనెగింజల పరిశోధనా సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ (అగ్రానమీ), గిరిజన ఉప ప్రణాళిక ఇన్‌చార్జి డా.జి.సురేష్ మాట్లాడుతూ గిరిజన ఉప ప్రణాళిక ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పొద్దుతిరుగుడు సాగులో కలుపు నివారణ, సమతుల్య పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం వంటి శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి--భారత నూనెగింజల పరిశోధనా సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ఎక్స్‌టెన్షన్) డా. జి.డి. సతీష్ కుమార్ మాట్లాడుతూ.. నూనెగింజ పంటల్లో విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ద్వారా సమష్టిగా ఉత్పత్తి, విలువ జోడింపు, మార్కెట్ అనుసంధానం చేపట్టడం ద్వారా మెరుగైన ధరలు పొందడంతో పాటు బేరసారాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని వివరించారు. ఐ సి ఏ ఆర్-- ఐ ఐ ఓ ఆర్ సీనియర్ సైంటిస్ట్ (ప్లాంట్ బ్రీడింగ్) డా. హెచ్.పి. మీనా మాట్లాడుతూ... వివిధ పొద్దుతిరుగుడు హైబ్రిడ్ రకాల లక్షణాలు, దిగుబడి సామర్థ్యం, వివిధ వ్యవసాయ వాతావరణ పరిస్థితులకు వాటి అనుకూలతను రైతులకు వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులను వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అనువైన ప్రత్యామ్నాయ పంటలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్, సుజాతనగర్ సీనియర్ మేనేజర్ జి. సునీల్ కుమార్ రైతులకు అందుబాటులో ఉన్న పంట రుణాలు, వ్యవసాయ రుణ సదుపాయాలు, ప్రభుత్వ మద్దతుతో అమలవుతున్న బ్యాంకింగ్ పథకాలపై అవగాహన కల్పించారు. రైతులు సంస్థాగత రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డా. ఎస్. ఓం ప్రకాష్ (ఎంటమాలజీ), కేవీకే భద్రాద్రి కొత్తగూడెం సీనియర్ సైంటిస్ట్, హెడ్ డా. టి. భరత్, గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం, రైతు ఉత్పత్తిదారుల సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఐసిఏఆర్--ఐఐఓఆర్ గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా 250 మంది రైతులకు మెరుగైన పొద్దుతిరుగుడు హైబ్రిడ్ విత్తనాలను పంపిణీ చేశారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పొద్దుతిరుగుడును ప్రత్యామ్నాయ నూనెగింజ పంటగా సాగు చేసేందుకు ఈ విత్తనాల పంపిణీ దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కిసాన్ మేళా ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, బ్యాంకింగ్ ప్రతినిధులు, విస్తరణ సిబ్బందితో నేరుగా మాట్లాడే అవకాశం లభించింది. పొద్దుతిరుగుడు సాగు, పంట యాజమాన్యం, అధిక దిగుబడి హైబ్రిడ్ రకాలు, విలువ జోడింపు, మార్కెటింగ్, సంస్థాగత రుణాలపై రైతులు అవగాహన పొందారు.

## వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల దరఖాస్తుల పరిశీలన

**- 20 దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి..**

**అర్హులకు సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు**



**కారేపల్లి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి గ్రామాల్లో వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు సంక్షేమ పింఛన్ల కోసం చేసుకున్న దరఖాస్తులపై శనివారం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఇరిగేషన్ ఏఈ, ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో అధికారులు గ్రామాల్లో పర్యటించి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొత్తం 22 దరఖాస్తులు పరిశీలనకు ఉండగా, ఇద్దరు దరఖాస్తుదారులు అందుబాటులో లేకపోవడంతో 20 మంది దరఖాస్తుదారుల ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పూర్తిచేశారు. దరఖాస్తుల్లో పేర్కొన్న వివరాలు, సంబంధిత పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు. వెరిఫికేషన్ ప్రక్రియను గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి చేరేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, పంచాయతీ సిబ్బంది, ఇరిగేషన్ ఏఈ, ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**- 'ఏక్ పేడ్ మా కె నామ్' కార్యక్రమానికి కారేపల్లిలో శ్రీకారం.. ప్రతి విద్యార్థికి ఒక మొక్క**




**కారేపల్లి, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి, దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. 'ఏక్ పేడ్ మా కె నామ్' (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమాన్ని శనివారం కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యతను వివరించి, ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక్కొక్క మొక్కను మండల పరిషత్ అభివృద్ధి అధికారి అందజేశారు. విద్యార్థులు మొక్కలను నాటి వాటికి క్రమం తప్పకుండా నీరు పోస్తూ సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో పచ్చదనం పెంపొందుతుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణంపై బాధ్యత పెంపొందించేందుకు 'ఏక్ పేడ్ మా కె నామ్' కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏపీవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కారేపల్లి పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా గాంధీ చౌక్‌లో మహా మహా అన్నదానం

**- తండోపతండాలుగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు**





**వైరా, సెప్టెంబర్ 19, (భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ గాంధీ చౌక్ లో శనివారం ఆరవ రోజులో భాగంగా లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణపతికి విశేష పూజలు అందించారు. ఐదు రోజులుగా గాంధీ చౌక్ లో ఉట్టుగొట్టే కార్యక్రమం, కుంకుమ పూజలు, నిర్వహించామని, పిల్లలకు క్విజ్ పోటీలు కూడా ఉంటాయని, 51 రూపాయలు చెల్లిస్తే డ్రా లడ్డుని భక్తులకు అందజేస్తామని లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలో విద్యతోపాటు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించాలి





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలం తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన 70వ పాఠశాల క్రీడలను ప్రారంభించిన పోలీసు ఎస్.హెచ్.ఓ విజయ సింహారెడ్డి మరియు మండల విద్యాశాఖధికారి ఉండేటి ఆనంద కుమార్. 14 మరియు 17 సంవత్సరాల లోపు విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ద్వారా ఎంపిక చేసిన క్రీడాకారులను త్వరలో జరిగే జోనల్ పోటీలకు పంపడం జరుగుతుందని మండల విద్యాశాఖధికారి తెలియజేసారు. ఈ సందర్భంగా విజయ సింహారెడ్డి మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండలములోని వ్యాయమ ఉపాధ్యాయులందరిని మండల విద్యాశాఖధికారి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఆనంద కుమార్ మాట్లాడుతూ... మండల క్రీడలను గురుకుల పాఠశాల ప్రధానఆచార్యులు తంబళ్ల బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించటం అభినందనీయమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణా రావు తో పాటు పిడి, పీఈటీలు పాల్గొన్నారు.

# దేశం లోనే కోదాడ జాబ్ మేళా అతి పెద్ద జాబ్ మేళా

- తెలంగాణలో రైతులు భూములు అమ్ముకొని పిల్లల్ని చదివించారు
- మట్టిలో మాణిక్యాల కు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికే ఎంతో కష్టపడి జాబ్ మేళా నిర్వహించాం
- దేశంలోనే పేరుగాంచిన 350 కంపెనీలు జాబ్ మేళ లో వచ్చాయి..
- 30 వేల పైచిలుకు నిరుద్యోగులు జాబ్ మేళాకు తరలివచ్చారు.
- తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే వచ్చి తీరుతుంది.
- కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గాల ప్రజలే మా కుటుంబ సభ్యులు...

జాబ్ మేళాలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి...








**కోదాడ, సెప్టెంబర్ 19(భద్రాద్రి న్యూస్):** కోదాడ లోని సీసీ రెడ్డి కాన్వెంట్ స్కూల్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళా దేశంలోనే అతిపెద్ద జాబ్ మేళాగా నిలిచిందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణలో రైతులు తమ భూములను అమ్ముకుని తమ పిల్లలను చదివించారని, వారి కష్టానికి తగిన ఫలితం దక్కేలా మట్టిలో మాణిక్యాలుగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎంతో కష్టపడి ఈ జాబ్ మేళాను నిర్వహించామని తెలిపారు.కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి కాన్వెంట్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఎమ్మెల్యే, జాబ్ మేళా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పద్మావతి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, అనిల్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ తదితరులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే పేరుగాంచిన 350 కంపెనీలు జాబ్ మేళాకు తరలివచ్చాయని, 30 వేల మందికి పైగా నిరుద్యోగ యువత హాజరై ఉద్యోగాల కోసం తమ అర్హతలను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలే తమ కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. గత 34 ఏళ్ళు గా 6సార్లు ఎమ్మెల్యే గా, రెండు సార్లు మంత్రి గా,2 సార్లు ఎంపీగా ప్రజా సేవా లో ప్రజల ఆదరాభిమానాలు పొందు తున్నఅన్నారు. ప్రస్తుతం జాబ్ మేళా లో కొందరికి ఆర్డర్లు ఇస్తున్నామని, మరి కొంత మందికి కంపెనీ లు తమ సంస్థల్లో పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూలు చేసి ఉద్యోగాలు ఇస్తాయనీ, ఎవరికి ఏ సమస్య ఉన్న తన కార్యాలయం లో సంప్రదించాలన్నారు.

**నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి కోదాడ జాబ్ మేళా నాంది.....**

**ప్రజా ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలు కల్పించింది...**

**గడ్డం ప్రసాద్...**

కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. యువతకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 60 వేల ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలోనూ విస్తృత అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కోదాడలో కనీవినీ ఎరుగని రీతిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. భారీ సంఖ్యలో కంపెనీలు, ఉద్యోగ అవకాశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా యువతకు నేరుగా ఉద్యోగావకాశాలు పొందే అవకాశం కల్పించారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన విద్య, ఉపాధి హక్కులను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలను మెరుగుపరుచుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**కనీవినీ ఎరుగని రీతిలో కోదాడ జాబ్ మేళా....**

**విద్య, ఉపాధి హక్కుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...**

**గడ్డం ప్రసాద్**

కోదాడలో నిర్వహించిన జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో కీలక వేదికగా నిలిచిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మంది యువతకు తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే



అవకాశం లభించిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 60 వేల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగంలోనూ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. కోదాడలో ఇంత పెద్దఎత్తున, కనీవినీ ఎరుగని రీతిలో జాబ్ మేళా నిర్వహించడం ద్వారా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు కొత్త ఆశలు కల్పించామని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన విద్య, ఉపాధి హక్కులను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. యువతలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర అభివృద్ధిలో వారు కీలక భాగస్వాములవుతారని గడ్డం ప్రసాద్ అన్నారు.

**కోదాడ హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి నిరంతర కృషీవలురు ఉత్తమ్ పద్మావతి దంపతులు...**

**నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని తపన ఆ దంపతుల్లో ఉంది....**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో రూ.10 వేల కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్, రోడ్ల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కృషి... శాసన మండలి చైర్మన్ స్పీకర్ గుత్తా**

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిరంతరం కృషి చేస్తున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే తపన ఉత్తమ్,పద్మావతి దంపతుల్లో ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కోదాడలో భారీ స్థాయిలో జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి రంగంతో పాటు రహదారుల అభివృద్ధికి సుమారు రూ.10 వేల కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రైతుల పంటలను కాపాడేందుకు సాగునీటి వనరుల అభివృద్ధిపై మంత్రి నిరంతరం దృష్టి సారిస్తున్నారని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం 24 గంటలు శ్రమించే వ్యక్తిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు.

పౌరసరఫరాల శాఖ మంత్రిగా గత మూడేళ్లుగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రైతులకు పంటకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సమగ్ర అభివృద్ధే తమ అందరి లక్ష్యమని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం, సాగునీటి సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి , టీ పీపీసీ కార్యదర్శి సి.హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి , సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న నల్లగొండ డిసిసి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కైలాష్, టూరిజం మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ జాబ్ మేళాలో వివిధ విభాగాల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులు కేఎల్ఎం ప్రసాద్ బషీర్, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్ , కందుల కోటేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,గునుకుల గోపాల్ రెడ్డి,ఆర్డీఓ సూర్య నారాయణ, రెవిన్యూ, పోలీస్, హెల్త్, పంచాయతీ రాజ్ సిబ్బంది, సర్పంచ్ లు వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల శాఖ ల, మహిళా సంఘాల నాయకులు ఉన్నారు.

ఈ సందర్భంగా వివిధ ప్రముఖ కంపెనీల ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచి, ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను (ఉద్యోగ నియామక పత్రాలను) అందజేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళాకు ఉమ్మడి నల్గొండ జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారు. అభ్యర్థుల తాకిడితో జాబ్ మేళా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

## నాటుసారా తయారీ, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపండి

**- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి**

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్) :** నాటుసారా తయారీ, గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణపై సమీక్షించారు.నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక వంటి ముడిసరుకుల సరఫరాదారులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గంజాయి రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో అకస్మిక తనిఖీ చేపట్టిన డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి గంజాయి, నాటుసారాపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. ఈ సందర్భంగా.. సెప్టెంబర్ 3వ తేదీ నుంచి ఇప్పటివరకు 15 గుడుంబా, బెల్లం కేసులు, 5 అనధికార మద్యం కేసులు నమోదు చేసినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఈ కేసుల్లో 18 మందిని అరెస్టు చేసి, 17 మందిని బైండోవర్ చేసినట్లు వారు పేర్కొన్నారు. 39 లీటర్ల గుడుంబా, 440 కిలోల బెల్లం, 25 కిలోల పటిక, 8.28 లీటర్ల ఐఎంఎల్, 250 లీటర్ల నాటుసారా ఊటను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నాటుసారా కేసుల్లో పట్టుబడిన ఇద్దరిపై బ్రీచ్ బాండ్ కింద ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. నాటుసారా తయారీ, విక్రయాలు, రవాణా, గంజాయి అక్రమ రవాణా లేదా నాటుసారా



ముడిసరుకుల సరఫరాపై సమాచారం ఉంటే ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ నల్లమల శ్రీనివాసరావు, కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ వేమ రాజశేఖర్ రావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోతులు, కుక్కల బెడదపై సర్పంచ్, కార్యదర్శిని నిలదీసిన గౌతంపూర్ గ్రామస్తులు



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్ గ్రామంలో కోతులు, కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ గౌతంపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కళ్యాణి, కార్యదర్శి షర్మిలను నిలదీశారు. కోతులు, కుక్కలను పట్టుకోవాలని డీపీఓ ఆదేశించినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ,,, పంచాయతీలో జనరల్ ఫండ్ లేకపోవడంతో కోతులు, కుక్కలను పట్టించేందుకు నిధులు లేవని తెలిపారు. కేంద్ర నిధులను ఈ పనులకు వినియోగించేందుకు అవకాశం లేదని ఉన్నతాధికారులు తెలిపారన్నారు. ఈ విషయంపై సర్పంచ్ కళ్యాణి ఎంపీడీవో సుభాషిణిని ఫోన్‌లో సంప్రదించగా సింగరేణి నుండి జనరల్ ఫండ్ తెప్పించుకోవాలని, జనరల్ ఫండ్ అందుబాటులో ఉంటే కోతులు, కుక్కలను పట్టించేందుకు ఆ నిధులను వినియోగించుకోవచ్చని, కేంద్ర నిధులను మాత్రం వినియోగించరాదని సూచించినట్లు తెలిపారు. కోతులు, కుక్కల బెడదతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిధులు లేవనే సమాధానం వస్తోందని వాపోయారు. సింగరేణి నుంచి పంచాయతీకి జనరల్ ఫండ్ కింద సుమారు రూ.కోటి వరకు రావాల్సి ఉందని సర్పంచ్ కళ్యాణి, కార్యదర్శి షర్మిల తెలిపారు. సింగరేణి నుంచి నిధులు మంజూరైతే కోతులు, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోతులను పట్టేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడం, మరోవైపు పంచాయతీకి జనరల్ ఫండ్ అందకపోవడంతో సమస్య పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కోతులు, కుక్కల బెడద నుంచి తమకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది



**గుండాల సెప్టెంబర్ 19 భద్రాద్రి** న్యూస్ : రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లను పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు దక్కుతుందని బీఆర్ఎస్ గుండాల మండలం అధ్యక్షులుతేల్లం భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, మండల నాయకులు గడ్డం వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు ఎస్టీలకు ఎన్నికల ముందు 12 లక్షల ఎస్టీ బంద్ ఇస్తామన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న ఎస్టీలకు ఏం న్యాయం చేశారు తెలపాలని వారు పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తూ ఎస్టి సమాజానికి అన్యాయాన్ని చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్టీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మొత్తం రవి, యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, లింగగూడెం ఉపసర్పంచ్ కుంజ శోభన్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కృష్ణ, కుంజ సుధాకర్, జాడి శ్రీను, బొమ్మెర్ల పద్మారావు, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, మోకాళ్ళ నరేష్, బొమ్మెర్ల సతీష్, బొబ్బిలి తిరుపతి, పూనేం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## హమారా ప్రసాద్ అరెస్ట్ పట్ల దళితుల హర్షం

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్) :** డా. బి. ఆర్. అంబేద్కర్ గారిని కల్పిత నాయకుడు అని తప్పుడు మాటలు మాట్లాడుతూ, అసభ్యకరంగా మాట్లాడిన హమారా ప్రసాద్ ని అరెస్ట్ చేయడంపట్ల తెలంగాణ రాష్ట్ర దళిత వర్గాలు,ప్రజా సంఘాలు, రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు సామాజిక కర్తలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ యంత్రాంగానికి అందరూ కృతజ్ఞతలు తెలియజేసారు. భారతరత్న శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని కించాపరచాలని ప్రయత్నించిన హమారా ప్రసాదని అరెస్ట్ చేసి తగిన చర్యలుతీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఆందోళనల కార్యక్రమాలలో భాగంగా జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఇచ్చిన పిలుపునందుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం లో రాష్ట్ర మాల మహానాడు సెక్రెటరీ జనరల్ ఎస్. మధుసూదన్ రావు (చిన్ని ) ఆధ్వర్యంలో పలు నిరసన, ఆందోళన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. హమారా ప్రసాద్ అరెస్ట్ అంశం రాష్ట్రంలోని అన్ని దళిత సంఘాలు, ప్రజాసంఘాల పోరాట విజయంగా భావిస్తున్నాము. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నాము.హమారా ప్రసాద్ వెనుకవున్న నీచులకు ఇదొక గుణపాఠమని హెచ్చరిస్తున్నాం. భారతదేశం తో పాటు ప్రపంచ దేశాలు గొప్పగా కొనియాడే నాయకుడు అంబేద్కర్. దేశంలో ఇప్పటికి హరిజన, గిరిజన, బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల వారు, అగ్రవర్ణాలలో సైతం ఉన్నటువంటి ఆర్థికంగా వెనుకబడిన వారుకూడా ఈ రోజు రిజర్వేశన్ల ఫలాలను పొందుతున్నారని అటువంటి నాయకుడిపై అవాకులు, ఛవాకులు మాట్లాడం విచారకరం. భవిష్యత్తులో రాజ్యాంగ నిర్మాత శ్రీ అంబేద్కర్ పై ఎవరైనా తప్పుడు ప్రకటనలు, ప్రసంగాలు చేస్తే, దళిత వర్గాలు, ప్రజలు ఉద్యమాలు, నిరసనలు చేపట్టకముందే ప్రభుత్వం స్పందించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎస్. మధుసూదన్ రావు(చిన్ని )తో పాటు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షులు నక్కా సృజన, జిల్లా ఉపాధ్యక్షులు శనగ పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గాదె రాజేందర్, జిల్లా నాయకులు సబ్బారపు నాగేందర్(బుస్సి), జిల్లా కార్యదర్శి పోచంపల్లి సురేష్, జిల్లా కార్యదర్శి దార్ల లక్ష్మి, కొత్తగూడెం నియోజకవర్గ మాల మహానాడు నాయకుడు కుమార స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి టీ.నగేష్, పట్టణ నాయకులు విజయ్ ముక్కు సీతారములు, ఇ.శ్రీను, తమ్మారావు, సురేష్, దేవస్వామి, ఎస్. నరేష్ ఎస్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 108 రకాల ప్రసాదాలతో లక్ష్మీ గణపతికి విశేష పూజలు

**- 17 ఏళ్లుగా కార్పొరేటర్ బండి నర్సింహ ఆధ్వర్యంలో ఉత్సవాలు**



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం కార్పొరేషన్ మేదరబస్తి 53వ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గత 17 సంవత్సరాలుగా ఎలాంటి విరామం లేకుండా డివిజన్ కార్పొరేటర్ బండి నర్సింహ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష్మీ గణపతి స్వామివారికి 108 రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భగత్‌సింగ్ కాలనీతో పాటు డివిజన్ పరిధిలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులతో సందడి నెలకొంది.

# పాఠశాలలో మొక్కలు నాటాలి ప్రకృతిని చూడాలి మన అందరి బాధ్యత



**- గ్రామ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ**

**కామేపల్లి, సెప్టెంబరు19 (భద్రాద్రి న్యూస్):** పాఠశాల ఆవరణల్లో పచ్చదని మొక్కలు నాటి గ్రామ ప్రకృతిని పెంపొందించడం ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని కెప్టెన్ బంజారా గ్రామ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ అన్నారు. కామేపల్లి మండల పరిధిలోని కెప్టెన్ బంజారా ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్పంచ్ మొక్కలు నాటి విద్యార్థులు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని,నాటిన ప్రతి మొక్కనూ మీరు అందించి పెంచి పోషించే బాధ్యతను స్వీకరించాలని కోరారు.పచ్చని చెట్లతోనే పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి, భావితరాలకు సంతోషకరమైన భవిష్యత్తు అందుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో స్థానికులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మాలోత్ రామారావు. సీనియర్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి పాఠశాలల్లో ఘనంగా 'ఏక్ పెడ్ మా కే నామ్'

**- మండల వ్యాప్తంగా 2,000 మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**
**- పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు**
**- పాఠశాలలే ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది**
**- మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్**

**కామేపల్లి,సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):-** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పరిశుభ్రత పెంపొందించడం విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో కామేపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం"ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా ఉన్న పాఠశాలల ప్రాంగణాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది కలిసి సుమారు 2,000 మొక్కలను నాటారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా,వాటిని నిరంతరం సంరక్షించే పూర్తి బాధ్యతను విద్యార్థులు, సిబ్బంది స్వీకరించారు. పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గుగులోత్ వెంకట్ మాట్లాడుతూ.."ఒక మొక్కను నాటడం ఎంత ముఖ్యమో, దానిని పెద్దది చేసి సంరక్షించడం అంతకంటే ప్రాధాన్యమైన బాధ్యత.పచ్చని పాఠశాలలే మన పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయి"అని వారు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులు , విద్యార్థులు సిబ్బందికి ఆయన విద్యాశాఖ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు




# భద్రాద్రి న్యూస్ దినపత్రిక కథనానికి తక్షణ స్పందన

- *శిథిలావస్థలో ప్రభుత్వ పశువైద్యశాల.*
- *క్షేత్రస్థాయిలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పరిశీలన*
- *మండల కేంద్రంలో ఉన్న మరొక భవనంలోకి సేవలు మార్పు*
- *తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి చొరవతో ఫోన్ కు స్పందన*
- *స్పందించిన జిల్లా పశు వైద్య శాఖ అధికారులు ఆదేశాలు వెంటనే జారీ*







**కామేపల్లి సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ 'భద్రాద్రి న్యూస్ తెలుగు దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించారు. ?కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాల భవనం తీవ్రంగా శిథిలమై ప్రమాదకరంగా మారిన వైనంపై వార్త వెలువడిన విషయం విధితమే.ఈ కథనంపై తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో స్పందించారు. స్థానిక పశువైద్యశాలను స్వయంగా పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అక్కడి పశు వైద్యుడితో మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు (ఏడీ, జేడీ)లతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. పశువులకు రోగులు, రాకుండా తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత తమరిపై ఉందని వారు అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మండల కేంద్రంలో ఉన్న మరొక భవనాన్ని తక్షణమే అద్దెకు తీసుకుని పశు వైద్యశాల సేవలను అక్కడ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీంతో సమస్యకు తక్షణ పరిష్కారం లభించింది. కామేపల్లి మండల ప్రభుత్వ పశు వైద్యశాల అధికారి డాక్టర్ జి నాగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపిన రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి కి రైతులు ప్రజా ప్రతినిధులు ప్రజలు అధికారులు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు.ఈ సమస్యలు పరిష్కారం కావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గింజల నర్సిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్ భాహు సింగ్ యూత్ కాంగ్రెస్ నాయకులు దేవుళ్ల రామకృష్ణ,మేకల అశోక్,కామేపల్లి, కిష్టాపురం ప్రజాప్రతినిధులు, పలువురు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోలీసింగ్‌లో ఆధునిక విధానాలపై బీహార్ డీఎస్పీలకు అవగాహన

**సైబర్ క్రైమ్, డ్రగ్ దర్యాప్తు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలపై ప్రత్యేక అధ్యయనం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

తెలంగాణ పోలీస్ అకాడమీలో బీహార్ పోలీస్‌కు చెందిన డీఎస్పీ స్థాయి అధికారులకు నిర్వహించిన ఆరు రోజుల ఇన్-సర్వీస్ శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. సెప్టెంబర్ 14 నుంచి 19 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 54 మంది బీహార్ డీఎస్పీలు పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమానికి వితెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ముఖ్య అతిథిగా హాజరై బీహార్ డీఎస్పీలతో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్‌లో అమలు చేస్తున్న ఆధునిక పోలీసింగ్ విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాల నియంత్రణ, డ్రగ్ కేసుల దర్యాప్తు, మహిళలు మరియు పిల్లల భద్రత వంటి అంశాలపై డైరెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్, ఖూా మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల పోలీస్ అధికారుల మధ్య అనుభవాల మార్పిడి ద్వారా పోలీసింగ్‌లోని ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు, ప్రజలతో సత్సంబంధాలు, మానవీయ దృక్పథం మరియు వృత్తి నైపుణ్యం ఆధునిక పోలీసింగ్‌లో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఆరు రోజుల శిక్షణలో భాగంగా బీహార్ డీఎస్పీలు తెలంగాణ పోలీస్‌లోని వివిధ ప్రత్యేక విభాగాలు, ఆధునిక పోలీసింగ్ సంస్థలను సందర్శించారు. ముఖ్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను సందర్శించి సైబర్ నేరాల నమోదు, డిజిటల్ ఆధారాల సేకరణ, సైబర్ నేరాల దర్యాప్తు, ఆన్‌లైన్ మోసాల నియంత్రణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన పొందారు.అలాగే డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణ పోలీస్ చేపడుతున్న ఈగల్ కార్యక్రమంను సందర్శించి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా నెట్‌వర్క్‌ల గుర్తింపు, ఇంటెలిజెన్స్ ఆధారిత చర్యలు, డ్రగ్ కేసుల దర్యాప్తు , యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు చేపడుతున్న నివారణ చర్యలను పరిశీలించారు.అదేవిధంగా భరోసా కేంద్రాలు, షీ టీమ్స్ , గ్రేహౌండ్స్, సైబరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితర సంస్థలను సందర్శించి మహిళలు, బాలల రక్షణ, ప్రజా భద్రత, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, ప్రత్యేక దళాల శిక్షణ , ఆపరేషనల్ విధానాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, శిక్షణకు సూపర్వైజరీ ఆఫీసర్ ఏడి వేమా శ్రీనివాసరెడ్డి, డి.ఎస్.పి ఆదూరి శ్రీనివాసరావు, ఔట్‌డోర్ ఋూ తిరుపతి పాల్గొని శిక్షణ కార్యక్రమం సమన్వయం మరియు పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించారు.బీహార్ డీఎస్పీలు తెలంగాణ పోలీస్‌లో అమలు చేస్తున్న సైబర్ క్రైమ్ దర్యాప్తు, డ్రగ్ నియంత్రణ, ఈగల్ కార్యక్రమం, మహిళల భద్రత, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు మరియు టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్ విధానాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఆరు రోజుల శిక్షణలో తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి సందర్శనలు, నిపుణులతో ఇంటరాక్షన్ , తెలంగాణ పోలీస్‌లో అమలు చేస్తున్న ఆధునిక విధానాల ప్రత్యక్ష పరిశీలనకు ప్రాధాన్యత ఇచ్చారు.




# మహిళా పోలీసుల సాధికారతకు మరో ముందడుగు

**తెలంగాణ పోలీస్ అకాడమీ -- యు ఏం ఈ ఈ డి మధ్య అవగాహన ఒప్పందం:**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది అధికారుల వృత్తిపరమైన అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామర్థ్యాలను మరింత పెంపొందించే దిశగా ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ , యు ఏం ఈ ఈ డి ఎన్ జి ఓ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఏకశిల అడ్మినిస్ట్రేటివ్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, యు ఏం ఈ ఈ డి సి ఈ ఓ ఉదితా చద్దా వీశీఖపై సంతకాలు చేశారు.:::: మహిళా పోలీసులకు మరింత మార్గదర్శకత్వం అవసరం: డైరెక్టర్ అభిలాష బిస్త్, ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఖూా మాట్లాడుతూ, పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది కీలకమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, వృత్తిపరంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి వారికి నిరంతర మార్గదర్శకత్వం, మెంటరింగ్ , ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు.

"మహిళా పోలీసు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు వృత్తిపరమైన సామర్థ్యాలను మరింత పెంపొందించడం ఎంతో ముఖ్యమైనది. ఖవీజుజుణతో ఈ వీశీఖ ద్వారా మహిళా పోలీసుల కోసం ప్రత్యేకమైన మార్గదర్శకత్వం, మెంటరింగ్ మరియు ప్రేరణాత్మక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఒక మంచి వేదిక ఏర్పడింది. వారు తమలోని సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ ఉత్తమ పోలీసు అధికారులుగా ఎదగడానికి ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది" అని డైరెక్టర్ తెలిపారు. అకాడమీ, యు ఏం ఈ ఈ డి కలిసి పనిచేయడం ద్వారా మహిళా పోలీసు సిబ్బందికి అవసరమైన వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృత్తిపరమైన మార్గదర్శకత్వం వంటి అంశాల్లో మరింత సహకారం అందించగలమని ఆమె అన్నారు.మహిళా పోలీసులకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉంది: గౌరీ మహేంద్ర:::యు ఏం ఈ ఈ డి కో ఫౌండర్, ప్రెసిడెంట్

గౌరీ మహేంద్ర మాట్లాడుతూ... తెలంగాణ పోలీస్ అకాడమీతో ఏం ఓ యు కుదుర్చుకోవడం తమ సంస్థకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

మహిళా పోలీసులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి వృత్తిపరమైన సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, నాయకత్వ లక్షణాలను పెంచడం, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రోత్సహించడం వంటి అంశాలపై యు ఏం ఈ ఈ డి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని గౌరీ మహేంద్ర తెలిపారు."తెలంగాణ పోలీస్ అకాడమీతో ఈ ఏం ఓ యు ద్వారా పోలీస్ శాఖకు సేవ చేసే అవకాశం యు ఏం ఈ ఈ డి కు లభించడం ఎంతో గర్వంగా భావిస్తున్నాం. ఈ ఏం ఓ యు లో భాగంగా మహిళా పోలీసు సిబ్బంది కోసం గైడెన్స్ , మెంటరింగ్ సెషన్స్, ప్రేరణాత్మక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, కమ్యూనికేషన్ స్కిల్స్ , వృత్తిపరమైన సామర్థ్యాల పెంపుదల వంటి కార్యక్రమాలను దశలవారీగానిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన , మురళీధర్, వెంకటేశ్వర్లు, కె ఆర్ కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డి ఎస్ పి లు ఆదూరి శ్రీనివాసరావు, దేవారెడ్డి, లా ఫ్యాకల్టీ వరలక్ష్మి, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యాదమ్మ పాల్గొన్నారు. యు ఏం ఈ ఈ డి కో ఫౌండర్, ప్రెసిడెంట్ గౌరీ మహేంద్ర, సి ఈ ఓ ఉదితా చద్దా, రహమత్ ఉన్నిసా, కౌశిక్ శర్మ,నందిని, అక్షితారెడ్డి తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని డి ఎస్ పి ఆదూరి శ్రీనివాసరావు, కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ అధికారులు, యు ఏం ఈ ఈ డి, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్నేహితురాలి కుటుంబానికి స్నేహ బంధం ఆర్థిక సాయం అందజేత

**- పూర్వ విద్యార్థుల స్నేహబంధం ఎప్పటికీ మరువలేనిది**



**కామేపల్లి,సెప్టెంబర్ 19(భద్రాద్రి న్యూస్):** ఆపదలో ఉన్న సమయంలో స్నేహితురాలి కుటుంబానికి స్నేహ బంధం ఎప్పటికీ దూరం కాదని.అండగా మేమున్నామని నిలిచి.ప్రజల్ల మనసును గెలుచుకొని మానవత్వాన్ని చాటుకున్నారు. కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల--జాస్తిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2005--2006 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు. సదరు విభాగానికి చెందిన సఫియా భర్త నాగుల్ మీరా ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు తక్షణమే స్పందించారు.తమ స్నేహితురాలిని ఆదుకోవాలని అందరూ కలిసి మనసులో మాటను వెల్లడిస్తూ ఒక అడుగు ముందుకొచ్చి నిర్ణయించుకుని, అందరూ కలిసి రూ.50,000ల ఆర్థిక సహాయాన్ని సఫియా కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న స్నేహితురాలికి అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు.ఎన్ని ఏళ్లు గడిచినా తమ మధ్య ఉన్న స్నేహ బంధం ఎప్పటికీ విడదీయరానిదని అన్నారు. కష్టకాలంలో తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సమయంలో ఏ ఒక్క స్నేహితుల కుటుంబాలకు సభ్యులకు ఆరోగ్యపరంగా ఆపదమొచ్చిన మేమున్నామంటూ స్నేహబంధంతో అడుగు అడుగు ముందుకేసి అందరూ కలిసి నిలిచి ఆర్థికంగా ఆదుకొని భారాన్ని తగ్గిస్తామని తెలిపారు.అందుకు పూర్వ విద్యార్థులు కలిసి నిధిని తయారు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎన్.నాగరాజు, సిహెచ్. తిరుమలరావు, ఎ.నాగరాజు,జి. సతీష్,హరీష్, సంతోషి,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో 21న జర్నలిస్ట్ లకు హెల్త్ క్యాంప్

**కామేపల్లి,సెప్టెంబర్ 19 (భద్రాద్రి న్యూస్):** ఈ నెల 21న సోమవారం ఉదయం 10 గంటలకు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామా పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ వైరా డివిజన్ కార్యవర్గ సభ్యుడు చినుముల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కామేపల్లి మండలంలో ఉన్న మన తోటి జర్నలిస్ట్ మిత్రులు వారి కుటుంబ సభ్యులతో మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొని వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మరిపై ఉందని ప్రత్యేకంగా కోరుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మంలోని యశోద క్లినిక్ సెంటర్ లో యశోద హాస్పిటల్ వైద్యులచే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరాన్ని అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారని,ఈ కార్యక్రమానికి జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి గౌస్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఖాదర్ బాబా, టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ హాజరు కానున్నారని పేర్కొన్నారు.ఇంకా యూనియన్ రాష్ట్ర, జిల్లా,నగర బాధ్యులు, నాయకులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ. శిబిరంలో గుండె పరీక్షలతో పాటు ఇతర జనరల్ వైద్య పరీక్షలు కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.21న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరాన్ని జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్ట్ మిత్రులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ప్రత్యేకంగా క్యాంపులో పాల్గొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా కాపాడుకొని తగు జాగ్రత్తలు తీసుకొని డాక్టర్లు చెప్పిన సలహాలు సూచనలు పాటించి జాగ్రత్తగా చర్యలు తీసుకుని వినియోగించుకోగలరని వారు కోరారు.






Printed, Published and Owned by CHENGAPONGUSAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10.Telagarama varam,Laximidevipally, Kothagudem -507101,Dist .Bhadradri kothagudem, Telangana. And Published At HNo. DA-416,Babu camp,chunchupalli (M), Kothagudem-507101,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682Call No.6302329046